# వాణిజ్యం

### 'కాస్మోడెర్మా' నుంచి

## కొత్త చర్మసౌందర్య సాధనం




చెన్నై, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కాస్మెటిక్ డెర్మటాలజీ సంస్థ కాస్మోడెర్మా స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్స్ చర్మసౌందర్యాన్ని మెరుగు పరిచే కొత్త సాధనాన్ని 'మాయిశ్చర్ బ్లాస్ట్' పేరుతో మార్కెట్లో ప్రవేశపెట్టింది. శీతాకాలంలో చర్మం ముడతలు పడకుండా కాంతివంతంగా మెరుగు పరిచే ఈ ద్రవరూప మౌసీని యువతీయువకులు ఉపయోగించవచ్చునని సంస్థ నిర్వాహకులు తెలి పారు. ముఖచర్మంపైని మచ్చలను, చర్మంపై మురికిని, తొలగించే విధంగా ఈ ద్రవసాధనం తయారైందని పేర్కొన్నారు. ఎండవేడిమి నుంచి చర్మాన్ని కాపాడుతుందని, చర్మగ్రంథులను తాజాదనంగా ఉంచుతుందని తెలిపారు. ఈ మౌసీ సాధనం కాస్మోడెర్మా క్లినిక్‌లలో లభిస్తాయని తెలిపారు.